నృసింహాకవి, బొమ్మకంటి

ధర్మాంగదచరిత్రము

(S. l.), 1884

Record no. 726

Nṛsiṃhakavi, Bommakaṇṭi

Dharmāṅgadacaritramu

(S. l.), 1884

Record no. 726

నృసింహకవి, బొమ్మకంటి.

ధర్మాంగదచరిత్రము / బొమ్మకంటి నృసింహకవిచే రచియింపఁబడిన ఈద్విపదవాక్యము విల్లిపుత్తూరు శఠగోపాచార్యులవారిచే బరిష్కరింపఁబడినది.- (S.l.) : సూ. మునుస్వామిమొదలారు, 1884.

88 p. ;14 cm.

Record no. 726

Nṛsiṃhakavi, Bommakaṇṭi.

Dharmāṅgadacaritramu / Bommakaṇṭi Nṛsiṃhakavicē raciyimpam̐baḍina Īdvipadavākyamu Villiputtūru Śaṭhagōpācāryulavāricē bariṣkarimpam̐baḍinadi.- (S.l.) : Sū. Munusvāmimodalāru, 1884.

88 p. ;14 cm.

Record no. 726

శ్రీరస్తు.

శ్రీబొమ్మకంటి-నృసింహకవిచే
రచియింపఁబడిన,

ధర్మాంగదచరిత్రము.

ఈద్విపదకావ్యము,
శ్రీవిల్లిపుత్తూరు-శఠగోపాచార్యులవారిచే
పరిష్కరింపఁబడి,

సూ- మునుస్వామి మొదలారుగారి
మాధవనివాసముద్రాక్షరశాలయందు
ముద్రించిప్రచురింపఁబడియె.

౧౮౮౪ సం||

தர்மாங்கதசரித்திரம்.

ప్రకటన.

ఇందువలన సకలమైనవారికి తెలియజేయడమేమ
న్నను ఇదివరలో ముద్రించి విక్రయించుచు వచ్చుచుం
డెడి ఆంధ్రభాగవతమును ప్రకృతము స్కంధకథానుస
రణిగా పటములనేర్పరచి యాపటముల స్కంధానుసర
ణిగా నుంచుటయే కాక దశమస్కంధమునకు మాత్రము
కొంతవెక్కువగా చేర్చి విక్రయించ బోవుచున్నాము
వలయువారలు చెన్నపట్నము చాకలపేట ముత్యాలుపే
ట వీధి ౨ నెంబరుగలయింటియందున్ననుండు మాధవని
వాసముద్రాక్షరశాలాధికారియగు నాపేర వ్రాసినయెడల వే
జు పంపించి తెప్పించుకొనవలయును.

ఇట్లు,

తమవిధేయుడు.

సూ-మునుస్వామి మొదలారు.

శ్రీరస్తు.

ధర్మాంగద చరిత్ర.

శ్రీరుక్మిణీశ రాజితకీర్తిసాంద్ర - సారసదళనేత్రసజ్జ
నాధార- ధారాధరశ్యామధర్మసంచార- చారుమంజుల
భాషజగదేకపోష - పాలితామరసత్యభామినీలోల- లో
లంసాధీశలోకసంచార - ధారుణీభవహార దయిత్యాసం
హార- హారకౌస్తుభవక్షుయఖిలలోకేశ- కేశవాచ్యుతహృ
షీకేశ శ్రీవాస- వాసవార్చితభక్తవరదముకుంద- కుందకు
ట్మలదంతగోపికానంద-నందనందనవీరనరహరిరూప-రూ
పాదిసౌందర్యరూఢిప్రతాప - తాపసార్చితపాదధర్మ
సద్భావ- భావజజనకవయిభవదేవదేవ- దేవతారాధిత
దీనమందార- తారకాధిపవక్త్రితాపవిదూర- దూరీకృ
తాంతకదుర్జనహరణ-రణరంగధీరసుగార్చితచరణ-రజిత
నూపురమహాలంకారధీర- పోషితగండభభువిపుణ్యపురు
ష- పురుషోత్తమాచ్యుతపోషితభాగ - సకలాగమామ్నా
యసంస్తవవేద్య- సతతమునిన్నునేసరవినుతించి- ఇందు

విల్తునితలినెపుడుబూజించి- చెడుగుదైత్యులచెండుశ్రీహ
రిదలచి- కడిమిలంబోధరుఘనతతోనుడివి-నుడువెలసామి
సన్నుతితోడమ్రొక్కి - మ్రొక్కులంబుగజాలమూర్ఖులైనట్టి
తెక్కినసుకవులదండముమోది - మోదించియాభవభూతి
బాణాది- యాదిమకవులనునటుగొనియాడి-యాడినంకిత
ముగనతిభక్తివేడి- వేడుకశ్రీరమావిభుగురిచేసి- జేసెదధ
ర్మాంగచరితంబునేను- వాసిగాకవులెల్లవర్ణనలసేయ- స
రవిమదీయవంశంబెట్టిదనిన- సరసతయదువంశ సత్కుల
జుండు-గురుతైనకౌండిన్యగోత్రంబునందు- కరమర్థిశ్రీబొ
మ్మకంటివంశాబ్ధి- వరచంద్రుడగుమాధవాఖ్యుండనంగ -
పరమవైష్ణవమూర్తి భవ్యసద్వర్తి - నతనిపత్నియుసర
సమాంబయనంగ- నతిభక్తిగలిగినభవ్యచారిత్రి- పుడమి
యాఘనులకుపుత్రుడైయేను- తడయకనరులెల్లదయచాల
గూర్చి- అరయంగనరసిహ్మూడందురునన్ను - హర్షించి
శ్రీకృష్ణకర్పితంబుగను- గొనకొనియేనుయీకృతియొనర్చె
దను- ఘనమైనతత్కథాక్రమమెట్టిదనిన - ఒకనాడుగౌత
ముండుచితసద్గోష్ఠి- నకలంకచిత్తుడహల్యయుదాను - ను
న్నవేళనుబతికినువిదయిట్లనియె- సన్నుతికెక్కినసౌజన్య

నిధివి- సకలనీతిపురాణశాస్త్రంబులందు- నొకటినీవెరు
గనియురునీతిగలదే - ద్రౌపదియాసీతతారలకంటె- యే
పునజగమందునెన్నంగదగిన- పరమపతివ్రతాబాగుగాగ
లదె- అరయంగయాకథనతిమ్మనిన - నంతనాగౌతము
డాయింతిజూచి-యెంతయుమదమునెఱుగింపదొడగె-
తెలివైనకాశ్మీరదేశంబునందు-బలువయిభవంబునబరగి
యింపొంది-కనకాపురంబనుఘనపట్టణంబు-ధనధాన్యము
లచేతదనరుచునుండు- కోటలుకొమ్మలుకొత్తళంబులును.
నైనమేడలునిండుచెర్వులను- ఘోటకభటరథకుంజరం
బులును-తోటలుబావులుదొడ్లకొలకులును- శ్రీయుక్తమైన
విశేషవస్తువులు- నేయింటజూచిననింపొందుచుండు- కం
దువమాణిక్యకాంతులచేత- నెందునరాత్రియుబగలెఱుగ
రాకుండు- చూడనింపగుసోమసూర్యవీధులును- యేడజూ
చినకొనియాడుమాగధులు- వేదశాస్త్రంబులు వెలయు
బ్రాహ్మణులు-సాధకులైనట్టిక్షత్రియోత్తములు-వరవైభ
వంబులవరలువైశ్యులును- సరసులౌశూద్రులు చక్కనైన
ట్టి- వారకాంతలుగల్గివన్నెకునెక్కి- ధారుణిలోనెన్నద
గుపురంబునను- హితులుమంత్రులుపురోహితులునుగొలు

వ-సతతంబుసత్కథల్ జదువంగవినుచు- నుత్తమక్షత్రియాం
డున్నతయశుడు- చిత్తజాకారుండుశ్రీహరిప్రియుడు- ధ
ర్మగుణంబుతోడుతదాక్షిణ్యతగుచు - ధర్మాంగదుండుతా
ధరయేలుచుండె - నతడురాజ్యముసేయునాదేశమందు-
ప్రతియేడుదున్నకపండుసస్యములు - వసుధపైనెలమూ
డువర్షముల్ గురియు-పాసగపాకకుగొల్చిపుట్టెడమ్ముగురు-
ఈరీతిసుఖమునసిలయేలుచుండె-నారాజశేఖరుండతిమో
దమునను- తనకుపుత్రులులేకతగచింతనొంది- తనరంగసిట్లు
నితలపోయదొడగె- సింతసంపదగల్గియేటికినిదియు - సం
తానమేలేనిసంపదలేల- దనమేలబలమేలధరయునాకేల-
నెనయసంపదలెలనిభోగమేల - పుత్రసంపదబోలభోగం
బుగలదె- పుత్రహీనునికెడపుణ్యలోకములు- పుత్రహీనుని
కెంతభువికీర్తిగలదు - పుత్రహీనునికేలబూనుసౌఖ్యము
లు - పుత్రులుగిలిగినభోగంబుగలుగు - పుత్రులుగలిగిన
బొందుసద్గతుల్లు - అనిచింతసేయుచు నారాజుకొన్ని-
దినములుగడిపినదేవేశుకృపను - నతనికిసతియయినయు
గ్రభామినికి - వ్రతములఫలమాచే వయిటుంతుకృపను - గ
గర్భంబునిలచినకలజనులెల్ల - గర్భముండికగల్గినని మోద

మందె-సతికిగర్భంబైనజననాథుడపుడె - సుతుడింకగలడని
సుఖగోష్ఠినుండె- నెలతకంతంతకునెలతెక్కురాగ - పలచ
నయిగనుపట్టెడతిచెక్కిళ్లు - తరుచుగానన్నమిందకపో
యెమరియు - నరయపుల్లనిచల్లకాసించనయ్యె - చక్క
నైవొక్కమైసకియుదుచన్ను- ముక్కులునల్లనైమొనకట్టె
నపుడు - కోరికల్లెల్లనుకోరంగదొడగె - నాథుఁడాపలచ
నయియ్యె నెమ్మొగము - మెలతగర్భములోన మెదలంగ
జొచ్చె - నలసటనొందినయట్లుండెనపుడు - కన్నునిమ్మ
త్తికఘనమతిగోరె-తొమ్మిదినెలలునుతుదినిండవచ్చె-చెలి
కిపుత్రుడుగాకశేషుండుపుట్టె - సలలితంబున మంత్రసాని
తాజడిసి- యాలుకుచుదాబోయియుర్విశుగాంచి-పొలతి
కిశేషుండుపుట్టినవాత్రకా - తగవిన్నవించినదైన్యంబునొం
ది- జగతీశుడప్పుడెంతయుచాలగుంది - పగలడంగుందుచు
పరుసనిట్లనియె - జగతిలోపలనాదుజన్మఫలంబో - నలి
నజుకట్టడోనాతిపాపంబో - నెలతకుగర్భంబు నిలుచుట
మొదలు - మురిపెంబుతోడుతముదముదీపింప - నరయ
పుత్రుడటంచునాసనొందితిని - బూరగపంటికి శుకవిసికీరం
బు - కోరియాసించి పయికొన్నయట్లయ్యె - పాపపుత్ర

హ్మ తాబాముబుట్టించె- నీపట్లనింక నేనేమి సేయుదును-
యనిమదిచింతించి యటుకొంతవడికి - తనమంత్రి వరు
లనుదగబిలుపించి - వసుధేశుడప్పుడువారికిట్లనియె - నె
సగంగవింటిరేయీవిచిత్రంబు - శేషుడుపుట్టెనే చెలియ
గర్భమున-దోషంబువలననుదొరకొనెనిపుడు- నెంతయా
సించితినిన్నాళ్లబట్టి- సంతతిగలదనిసంభ్రమించితిని- అని
మంత్రివరులతోనారాజుదెల్ప - వినిచింత సేయుచు విస్మ
యంబంది - తగువారుకార్యమంతయు విచారించి - జగ
తీశ్వరునితోటి సరవినిట్లనిరి - రావయ్య రాజేంద్ర రాజ
యీపలుకు - నీవుచెప్పినవిని నిఖిలభూజనులు - సకలది
క్కులయందు చాటజేసెదరు - ప్రకటించియిపుడునీపగ
వారువినిన- సంతోషచిత్తులయిసరవినీరాజ్య- మంతయు
గొనుటనునాక్రమించెదరు- వినవయ్యనీవార్త వెలిచేయ
గాదు - తనయుడంచునుబురి దగజాటబంపు - భూసు
రోత్తములనుబోసగరావించి - యాశీర్వచనములనరయ
జేయించు - పుత్రోత్సవంబునిప్పుడు సేయవలయు - మి
త్రబాంధవులనుమేల్మిబిల్పించు - భూసురాశీర్వాద ము
లుబుచ్చుకొనుచు - వాసిగానీవిప్ర వరులకునెల్ల - సకళ

దానంబులుసమ్మతిజేసి - సకలేశనీవునుసమ్మతినుండు
మనివిన్నవించిననారాజవరుడు- వినియట్లగావించెవిప్రు
లబిలచి- సుతుడుపుట్టినవేళజూచివేవేగ - నతిమోదమున
జెప్పుడనియన్నవారు - దశయానంశయు లగ్నతగజాత
కంబు - రసికత్వమునుజూచి రాజ్యాధిపతిని - నిర్ణయిం
చియువారు నెరయునిట్లనిరి - వర్ణింపరాదు దేవతలకు
నయిన- జిహ్వాలురెండైన శేషాంశవాడు - గహ్వారంబు
నునేలగలవాడునితడు - నిజము యీమాటలునిఖిలేశయ
నిన - ద్విజులకప్పుడుభక్తినతుడయిరాజు - గజహాయ
దానముల్కాంచనంబులును- రజతదానంబులురత్నదాన
ముల - భూదానగోదానములుజేసియపుడు - మోదించి
దగయేలెభూపాలుడంత - అంతఃపురంబులో నారాజు
భార్య - యెంతయుసగనొందియులలోనదనకు - పరగబు
త్రుడులేకఫణిపుట్టెననుచు - పరమాత్మదూరుచుభాగ్య
మాయనుచు- జింతించిచింతించి శేషునిసపుడు - వింతగా
జూచుచువెలదిగుట్టునను - పురమువారడిగినబుత్రుడేయ
నుచు - చెరుగుబాలునుబోసిపెంచుచునుండె - దరను
యిన్నాళ్లకుధర్మాంగదునకు- వరపుత్రజననంబువార్త

లుదిశల- పుట్టినవినిరాజపుంగవులెల్ల-నట్టియాశుభవార్త
కానందమొంది - ధర్మస్వరూపుడయి ధరకీర్తినొంద-
ధర్మాంగదునితోడ దనరగావిష్యు - మందంగవలెనని
యాత్మలోదలచి - యందందవస్తువాహనములుపసుప-
మోదమందుచు రాజు మొగి బుచ్చుకొనుచు- నాదరింపు
చుమరలనారీతిబంపి - యొప్పుగాహితులతోనుచితవర్త-
నల- నెప్పటివలెరాజ్యమేలుచునుండె- ఈరీతిపది రెండు
నేండ్లునిండినను - ధారుణీశ్వరులెల్ల దమకునుతమరె-దొ
రకొనిధర్మాంగదునిపుత్రునకును - కరమధికందనుపు
త్రికలనిత్తుమనుచు - సౌరదిగానందందశుభరేఖలటుతు-
బడువడివ్రాసిపంపగసాగిరపుడు - నరపతిచూచి మెన్న-
గసిగ్గుపడుచు - కోరగానియిదియేటికొదవయోయనుచు-
నేకాంతమైన మంత్రికిట్లనిపలికె - భూకాంతులెల్లనేర్ప
సభక్తిమీర - ప్రాకటంబుగవ్రాసిపంపిరీరీతి - నాకుసిగ్గ
య్యెడునరనాయకులకు- నిరుపమగతితోడనేనుయీవేళ-
బడువడియిందుకుబ్రత్యుత్తరంబు - నేమనివ్రాయుదునే
మిసేయుదును- దామోదరుండిట్టితలవంపుజేసె- నను
టుమంత్రిదానని మెనిట్లనుచు - జననాథవినవయ్యసకల

భూవరులు - గరిమపుత్రుడమీకుగలిగినాడనచు - వరి
విన్నవారలై మాటిమాటికిని- శుభరేఖలంపినసొబగొంది
మీరు - సభలోనవారలచాలమన్నించి- కరమధికమీరు
లేఖలు వ్రాయరయ్య - తరువాత బ్రాహ్మణోత్తముల
నుబంపి - పరిశుద్ధమగుతావు పరికించిచూచి - యార
యలక్షణయుక్తమగుతలోదరిని - తేవలెగుణబుద్ధి దీగు
ణధుర్య- భావంబులోనీవుపరికించిచూడు - తేకుంటెన
పకీర్తి దిక్కులందనిన - భూకాంతుడామాటబుద్ధి
జింతించి - యామంత్రివరుజూచి యప్పుడిట్లనియె-
నోమంత్రివరనీవు నొప్పజెప్పితివి - అవును నీమాటగా
దనరాదుమీర - భువిలోనగలరాజపుంగవోత్తములు - నె
వ్వరైననుకన్నెనిచ్చెడువారు నివ్వటిల్లగవచ్చినిక్కంబు
గాను- వరునిజూచెదమన్నవారికినేను- వరుసతోనెక్కడి
వానిజూపుదును - హీనతగాదెయోహితబుద్ధియనిన- మా
నుగారాజుకుమంత్రియిట్లనియె - ఈపనికీచింతయేటికిమీ
కు-నీపుత్రుజూపిపేణాక్షినిదెత్తు-యెంతటికైననుయేనున్న
వాడ- నింతమాత్రంబునకేటికివగవ-ననియిట్లుబలికినా
మంత్రిజూచి - మనమునహర్షించిమహీరాజుపలికె- నిదిబుద్ధి

యవ్వనునీదేభారమనుచు - వదలకనా రాజవరులకునంత-
ప్రతిలేఖలంపెభూపతి మోదమంది- మతిమంతుడైనయా
మంత్రియుదాను - శుభదినంబునఁబడుచు జూతసంపుటకు-
విభవంబుతోడుత విప్రులఁబిలిచి - గౌరవంబుననుసత్కా
రంబుజేసి-వారితోనిట్లనె వరుసమీరేగి-మనచిన్నవానికిమ
నుజేశులిండ్లు - ఘనమైనరూపురేఖలుగ్గిమఱియు- సుదతి
హస్తంబునశుభలక్షణంబు- వదలకచూచి కేవలమైనకాం
తి- గలిగినయట్టియాకన్యకామణిని - సలలితరాశినక్షత్ర
కూటంబు - నొంటసంటలుగాక యుచితమైనట్టు - లుంట
మాట్లాడియాపులునిశ్చయించి-దోటొక్కనిరమ్మనితోడరి
వారలను-వీడ్కొల్పిసంతటవేగవారేగి-అంగకళింగవంగా
ధ్రనేపాళబంగాళమాళవబర్బరచోళ-కాశికరూశకాం
కణకొంకణాది- దేశాధిపతులింట్లదిరిగికన్యకల-మరిమరివె
దుకుచుమది వేసరిలక- వరుసతోవారుభూవరునాజ్ఞబూ
ని-మగువనచ్చిదిలేకమగుడరాదనుచు - తెగువతోనొక
కొన్ని దేశముల్దాటి-చనుదెంచగానంతసౌరాష్ట్రభూమి
జనపతిపుత్రికచక్కనైనట్టి- సుదతియాత్రైలోక్యసుందరి
యనగ- మది రాయతాక్షి సామజయానగలదు-అ[illegible]యొక్క-

బ్రాహ్మణుండానతిచ్చినను-వినిభూసురోత్తముల్ వెడ్క
తో నపుడు- బుధులెంచుమాణిక్యపురములోజొచ్చి- యధి
కుడైనట్టిరత్నాంగదుజేరి- యారోగ్యమస్తనియతనిదీవిం
చి-వారొక్కమనివిభూవరునకిట్లనిరి- స్థిరముగాకాశ్మీర
దేశంబునందు-కరమొప్పునాక్షనకాపురంబేలు - ధరణీశు
డయిన్నట్టిధర్మాంగదునకు- వరసుందరుడుభాగ్యవంతుం
డుసుగుణు- డగుపుత్రుడున్నవాడతనికిమీరు- సొగసుగా
త్రైలోక్యసుందరినిప్పు-డిప్పించవలనని యెలమివచ్చితిమి-
రప్పించుకన్యకారత్నంబునిపుడు- విభవంబుమీరుచు వెలసి
నదాని- శుభలక్షణంబులుచూడంగవలయు - ననవినిరా
జేంద్రుడప్పుడిట్లనియె- ననఘాత్ములారయేమనిచెప్పవా
డ - నేనుధన్యుడనైతినిఖిలలోకముల - నానావిధంబుల
నాకుసంతసము - అతడురాజులకురాజతడుధన్యుండు - అ
తనికీర్తివిశాలుడతడాత్మసఖుడు- తొయ్యకధర్మాం
గదునితోడనేను - వియ్యమందుటకంటె వేడుకగలదె-
అనుచుసంతోషించి యారాజవరుడు - తనపుత్రిదెమ్మ
నితగువారిబనుప - వారలుపోయియా వార్తలన్నియు
ను ఆరాజకాంతలకపుడుచెప్పినను - ఆరాజసుం

దరులో రాజముఖిని - గారవంబెసగ శృంగారంబు సే
యు - నదియానంతట వేగనరుదెంచునపుడు - మదనునిచే
పుష్పమార్గణంబనగ - తొలకరిమెరుపతితో యజనేత్రి.
పలరాజభాగ్యదేవతబోలుననిన - జిలుగుపల్కులరాను
చిలుకయోయనగ - వెలలేనిగండుకోవెలయోయనంగ - క
న్నులుపిరుదుచొక్కమైనకుచములు - చిన్నిచన్నులువిం
తచెల్వమైమెరయ - పలుకులతేనియలొలుకునాయింతి - కు
లుకుచుచిలుకలగొదమకైనడిని - రాయంచనడలతోరా
జీవనేత్రి - నాయకునరుదెంచెనంతనారాజు - తనపుత్రిర
త్నని దనరంగబిలచి యనువొందరత్నసింహాసనమందు - కూ
రిమితోడుత గూర్చుండబెట్టి - వారితోనిట్లనె వరపుత్రినిప్పు
డు - తోడితెప్పించితి తోయజముఖిని - చూడుడనంగ
భూసురులుత్సహించి - యతిసుందరంబయినయతివబం
గారు - ప్రతిమబోలినయట్టిపద్మాక్షినపుడు - ప్రేమతో
గాంచిసంప్రీతినొందుచును - సాముద్రికముజూడసఖియ
చేబట్టి - నాయుష్యరేఖయానయిదువతనము - పాయక
యున్నసంపదలక్షణంబు - సంతానరేఖయుసామ్రాజ్య
కళయు - వింతైనసుల్లుశ్రీవిలసిల్లుమహిమ - గలిగియున్న

దిసోమకాంతిదేహమున - కొలదినాయువురాశికూటం
బుమైత్రి - గట్టిగాగోత్రసంఘటనలుజూచి - మట్టుగాన
న్నియుమరిపట్టియున్న - నవసీసుతోడనిట్లనిరిబ్రాహ్మణు
లు - సరవిగారాశినక్షత్రకూటంబు - లిరువురులకుసరిమై
నయుపేర్బలము - మనుజేశకన్యనిమ్మనవినియంత - నను
కూలమందివారపుడువారలకు - పోకలాకులుకట్నములు
కానుకలును - తేకువతోనిచ్చివృత్తివారివెంట - వరునిజూడ
గతనవారినిహితులు - దొరలబ్రాహ్మణులనుతోడంపెనపు
డు - వాటంబుగావీరువారునుగూడి - లాటమరాటమాళవ
మత్స్యసాళ్వ - దేశంబులెల్లనుదిగ్గనగడచి - వాసిగాపురి
జేరివచ్చినవారి - కోటవాకిటయందుగూర్చుండబెట్టి - సౌ
ధకనవమణిహర్మ్యముల్ గడచి - భూవరునొద్దికప్పుడు
విప్రవరులు - వేవేగపోయిదీవించియిట్లనిరి - దేవరయా
జ్ఞసంశేహంబులేక - యీవసుధనుగల్గునెల్లదేశముల -
వాసిమీరగజూడవలెగన్నెననుచు - వేసారకనుమేమువిపిన
ముల్ గడచి - పోవంగసౌరాష్ట్రభూవరునింట - భావింప
చక్కనిపద్మాక్షిగలదు - ముదితసెమ్మోమువోమునిబోల
వచ్చు - మధిరాక్షినడుముసామజవైరిబోలు - నెరివెంట్రు

కలుఁబోలు నీలంపుసరుల మెరుఁగారుతోలుకరిమెఱుఁగు
నెమ్మేనునడలు రాయంచలనవ్వసాగెడును తొడలంటిగం
బాలమాఁగుడంబాల చెలియఁగాలడుగులు చిన్నిపద్మము
లు లలితాంగికన్నులులలిఁగండుమీలు శ్రీకారములబోలు
చెలియకర్ణంబు-లాకాంతభ్రూయుగ్మమదిశింజిణీలు-తిల
పుష్పమునుఁబోలు తెరవనాశికము- పలుకులుచిలుకలపగిది
దీపించు- మాటలు నేర్పునుమందహాసంబు- సాటింపరా
నట్టిసకియయుండగను - చూపియాత్రైలోక్యసుందరినిపు
డు- యేదిపెండ్లికినిశ్చయించివచ్చితిమి- మా వెంటవచ్చిరి
మరి వారిజనులు- భూవరవినుమునిపుత్రునిజూడ - పాలా
యముగ వారువరుసతోవచ్చి - మేలుగాసంతోషమేదుర
మతిని- పురమువాకిటనుయిప్పుడునున్నవారు - పరమార్థ
మిదియనిపలికినవినుచు - తలవంచిమెల్లన తనమంత్రికని
యె - నిలలోనపాపంబు నిదియేమిననకు- పాముజూపగ
రాదుపరవానిజూపి యాముద్దుదెచ్చిననటమిదయేమి- వా
మాక్షిదుఃఖమెవ్వరుచూచువారు-కామంచిదోషంబుగ
ట్టుకొన్నట్లు-కన్నియయుసురనికన్నీరువడియ-ఎన్నిజన్మం
బులైదిబాయగలదు। మాపూర్వకర్మంబుమాత్రావాతెఫ

ము- మాపూజయిట్లయ్యెనరియింతెగాక- ఇదియేమినగు
పాటులిదియేమిమునకు - మదిలోనతగదన్నమంత్రియిట్లని
యె- మానవేశ్వరయిట్టిమాటలేపాటికి- పూనికార్యము
మొనబుట్టినవేళ - యెంతటికైననుయేగల్గినాడ- చింతింప
వలదని చిత్రాసనమున - పరగగూర్చుండియాబ్రాహ్మణో
త్తముల-పరివారములకవిభటులబిల్పింప-భేరివాద్యంబులు
బిరుదుడక్కలును - తారలుబూరలు తప్పెటంబులును
నింపొందమ్రోయగా నెదురుగాబంపి - సొంపుతోడుతో
తనసుతునిబిల్పించి-వరవస్త్రభూషణావళులధరించి- ప
రిమళంబులుచాలపయినిండనలది- అనువైనరత్నసింహాస
నమందు - గొనకొన్నప్రేమతో గూర్చుండబెట్టి- అంతట
వారుకాహాళములుమ్రోయ- నెంతయు వేడ్కతోనెదురు
గానేగి- వారలవరుజూడవచ్చినవారి- తోరంపువేడ్కతో
డోడ్కొనివచ్చి- రాజసన్నిధమంచిరత్నపీఠమున-భూజ
నులెల్ల సేవనజూడగాను - గూర్చుండగాబెట్టుకొనిరి బ్రా
హ్మణుల- గూర్చినయామంత్రియుగ్మి నిట్లనియె- వరునిజా
డుడిమీరువరఘనులార- వరయశాస్త్రంబుల న

న్నంత-సకలకళాపూర్ణ్ణసర్వజ్ఞుడైన- అకళంకగుణవం
తుడయినయావరుని- కన్నులపండువయిశర మొప్పచున్న
సన్నుతమూర్తిని చక్కగాజూచి-సంతసంబున వారుసరవిని
ట్లనిరి- శంతువికన్నచక్కని వాని మోము - నిండుచంద్రుని
కాంతినిగ్గదా బెడిని- మండలేశ్వరుపుత్రుమరి జూడనేమి-
సుందరాంగినియాసుతుని కీతగును- ఎందుజూచినవరుడింత
వాడేడి-అనినసంతోషించియామంత్రియని మె-వినరయ్యా
మీరుకోవిదులారవరుడు- అరువంబుతోడుతఅధిపతియి
పుడు- పరరాష్ట్రమునకుబంపడుసుతువిడచి- చేతిఖడ్గము
బంపిచెలియను దెచ్చు - టీరీతిసున్ను వీరిలు వర్స మొదలు-
సరవిమీరాజుకుసమ్మతమయితె-వరఖడ్గమటుగొంచువత్తు
మేమనిన- వినివారుమంత్రికి వెలయునిట్లనిరి- వినవయ్యామం
త్రిమావిభునకీమాట- వినజెప్పెదము మేము వేవేలకయిన-
నెనసియీశుభకార్యసిద్ధి చేసెదము- మాపూటద్రోయదు
రురిమెన్నడయిన- శ్రీమంతుడైనయోచిన్నిపాపనికి-సిద్ధం
బుపడుచునిచ్చితిమి మేమనుచు - శుద్ధమైనట్టిభూసురులకు
పుడు-కనకంబుమణులతోకట్నంబులిచ్చి- యనిపినవచ్చి

యాయవనీశకనిరి - రాజేంద్రకనకాపురమునకు బోయి
తేజంబుగలమహాధీరుడయినట్టి ధర్మాంగదునిపుత్రుదడ
యక జూచి- నిర్మలచారిత్ర నేడువచ్చితిమి - ఆపాటిబా
లకుడవనిపై లేడు- రూపునమదనుండురూఢివిద్యలకు- నిం
ద్రుండుచంద్రుండునిలవసంతుండు - సాంద్రమౌకాంతికి
సాటిరారనుచు- వాలాయమెంతయున్నవరునకునిమ్మ - మే
లయినతావనిమేమునెప్పితిమి-వారింటకట్టడివరుడురా
రాడు-వరునిచేఖడ్గంబె వారుబంపించి- పెండ్లిసేయుదుర
టపృథివీశ వారి-యిండ్లకట్టడికద్దయి దెనిశ్చయంబు-వరుని
ఖడ్గంబయినవామూక్షినిమ్ము-వరలగ్నమిప్పుడే వారలకను
పు-మనివిన్నవించిననాతడుప్పొంగి - దనరంగబ్రాహ్మణో
త్తములబిల్పించి- జననాదుడిట్లనెసదయాత్ములార - మన
పాపపెండ్లికిమంచిలగ్నంబు- వాసగగాజూచి చెప్పుడుమీర
లనిన- విడుపకభూసురుల్ వేడుకనపుడు - చంద్రతారా
దులుచక్కగాజూచి- కేంద్రకోణంబులగురుబుధశుక్ర- వ
రముహూర్తద్వాదశాంశలగ్నంబు- మరిజన్మతారకమ
యినలేకుండ- పంచకరహితమైపరగులగ్నంబు- పంచాం

గదోషముల్వరగ లేకుండ - శోధించిచూచి భూసురులంద
రంత- మోదించిచెప్పినముదమందివిభుఁడు. కరుణతో వారి
కికట్నంబులిచ్చి - తరువాతలగ్నంబుకలవో లేదనుచు-కన
కపత్రిక మీదకెర మొప్ప వేడ్క - నెనసినప్రేమతో నిట్లనివ్రా
సె- శోభనంబునుచైత్రశుద్ధంబునందు- ప్రాభవంబగుచు
న్నపంచమినాడు- గురువారయుక్తమౌకుంభాంశయందు
మరిదినమందునమహనియ్యమగుచు - పరువడిఘడియలు
పదియింటిమీద- నరసివేడుకసింహామదిలెస్సయనుచు-భా
సురంబుగలగ్న పత్రిక వ్రాసి- భూసురవరులచేబనిచిభూ
విభుడు - యీముహూర్తంబునకిప్పుడేతలిఁ - రమ్మని
కనకాపురంబునకనిపి - అప్పుడుమంత్రిభృత్యాదులుబిలిచి
తప్పక మీరలుదరుగూడి వేడ్క - పట్టనమంతశోభనకాంతి
మీర- పట్టిగాపురముశృంగారింపుడనినబలముగా వారును
వరుసతో నపుడు - సలలితంబుగపుర జనులతో జెప్పి - కల
యనంతటను వేగమెయింపుమీర - విలసితంబుగవీథి వీధుల
యందు- మేకలుధవళించిమృగనాభిచాల-వాడలశోధించి
వరుసనాడాడ- రంగుమీరినగోపురంబులమీద- బంగారు

కుండలుబాగొప్పనునిచి - పన్నుగాచలువ చప్పరములు
గట్టి- వన్నెనుందువులెల్లవాకిళ్లనిలిపి- కలకలముగనుశృం
గారముల్ సేయ- నెలమితో పురిచాల నింపొందుచుండె.
నారాజుపట్టణమంతయుజూచి- కరమధికాతనపుత్రికల్యా
ణమునకు- చుట్టాలకును వేగశుభ రేఖలంపి- పట్టుగా వారి
రాబనిచియాలోన - దనరంగశోభనద్రవ్యంబుగూర్చి - అ
నయంబున్నృత్యవాద్యంబులయందు - సమరంగసకలవిద్యా
ధరుల్ వొగడ-సుబముహూర్తమున కెదురుచూచుచునుం
డె- అంతనక్కడవారలా రేఖచూచి - యెంతయు వేడ్క
తో నెలమిమేలనుచు- దొరలునుహితులునుదుర్గాధిపతు
లు- పరివారములగూడిబహుళ్ళమైరాగ - వింతమీరగనంత
పెండ్లికిదలిఁ- సంతసంబొదవవిచ్చలవిడియపుడు- కొం
దరందలములుకొంద రేనుగులు - కొందరుపల్లకీల్ కొంద
రశ్వములు - కొందరుజగజంపుగొడుగులనీడ - కొందరు
కాల్నడకోరికరాగ - వచ్చివిభుంగారుపల్లకిలోన- యెసగ
ఖడ్గముబెట్టియేతెంచునపుడు - బుధులునుమంత్రులుభూ
సురోత్తములు - ప్రథితులాఢ్యులా భటసమూహములు-
వాసిగానేశిరవైభవోన్నతులు-దాసీజనంబులుదగిసట్టు

రాఁగ- భేరీమృదంగముల్ ఘోరునమ్రోఁయ - భూరిశాహా
ళములద్భుతముగా మెరయ - రయమొప్ప మాగధరాజిరా
జిల్ల- నయమైనమంత్రిని నాయకుఁ జేసి-కవగూడి పాఠముల్
గానముల్ సేయ- గవకూడిరప్పుడు కాల్బలమెల్ల- రథగజ
హయభటుల్ రమణ నే తేర - ప్రథితమై వేవేల భట్లును పోఁగ
డ-బండ్లెక్కి యొకలక్ష పణతులు రాఁగ- పెండ్లికి దర్లించె పృ
థివీశసుతుఁడు-సకలభూజనములు సన్నుతి సేయ- నకలంకచి
త్తుఁడై యామంత్రివరుఁడు-బడిబడి చతురంగబలములు గొలు
వ- నడువంగసకలసన్నాహంబుతోఁడ- నానందమొందుచు
నాఁడాడదిగుచు- పూనియా సౌరాష్ట్రభూములఁ జొచ్చి -
శశిముఖి పెండ్లికి చనుదెంచువారఁ- పసిడిపత్రిక వ్రాసి బ్రా
హ్మణులననిపె- నంతబ్రాహ్మణులు రత్నాంగదుకడకు-
సంతసంబున నేగి చయ్యన ననిరి-పృథివీశ తనవయ్య పెండ్లికిని
ప్పుడు- ప్రథితమై చతురంగబలములతోఁడ- తరలివచ్చిరి పురి
దగ్గరికిపుడు ' తరలింపు మెదురుగా తగు వారిననిన- భూమీశు
డంత గొబ్బున లేచి తాను- నామంత్రివరులును నపుడు రావిం
చి- సకల బాంధవజనసహితుఁడయి వేగ- ప్రకటమై జలములు
బలసియే తేర- మణిరథారూఢుఁడై చుట్టలు తరగ - షణా

లతో కామినీమణులతో గూడి - పసిడియందలముల పసిడిప
ల్లకుల- పసనైన బండ్లెక్కి బంధువుల్ రాఁగ-జగజంబుగొడు
గులుచామరంబులును- తగిన టెక్కెంబులు తమ్మటంబులు
ను-గోటికోట్లను కవుల్ గొల్చియే తేర - పాటవంబున బరా
బరులు సేయంగ- పరగనృత్యంబులు పణతులాడంగ- కరము
తీఁగొరి కల్యాణముల్ పాడ- విపులవీణావేణువినుతవాద్య
ములు-నిపుణ ఘోషంబులు నిరతమై వార-మెదురేగి కట్నం
బులిచ్చి మన్నించి- మదిసంతసించి యామంత్రి దోడ్కొను
చు-భరితమయి వరభేరిభాంకృతుల్ చెలఁగ- పురములో జొర
గనా పురకాంతలెల్ల- కోరివచ్చిరి పెండ్లికొడుకును జూడ-
వారలిట్లనిరి యావరుఁడు లేకున్న- కత్తికిప్పుడు భాషికముక
ట్టిరిపుడు- క్రొత్త లేమనుచునుకొందరాడుదురు- మరికొం
దరీరీతి మహిపతులిండ్ల- కరమతీ పెండ్లిండ్లు గలవనువా
రు- తపబడియిరువురు తలబ్రాలు బోయ్య- విభవముల్ జూ
డంగ వేడుకఁ వారు- ఆసత్యసంధుండు ఆ రాజవరుడు-
యాసతికోసంబు యింతి దూరంబు- పంపు నా సుతుననిపలి
కెడివారు- దంపతులను వేడ్కదగ జూడ లేదు- యిదియేమి
కల్యాణమిపుడనువారు - సుదతిరో యిదికడు చోద్యము

న్వారు- వరుసిజూడకనిచ్చెవరుఁడెట్టివాఁడో- పరగంగనిత
నికేపాపంబులోదవు - ననిజనులాడంగ నారాజవరుఁడు -
తనపురికేతెంచి తగుచోటనుంచి - బహువిధంబుల నన్న
పానముల్ నడిపి - విహితమా ప్రొద్దున విప్రుల బిలిచి -
నేఁడు పంచమిగదా నేఁడు లగ్నంబు - నేఁడు సేయఁగవలెనెల
తకు పెండ్లి - ఘటికయంత్రముజూచి ఘనులార మీరు - పుడ
మియాలగ్నంబు బుద్ధిఁ గొమ్మన్న - సరసత వారలు సమయ
మీక్షించి - సరవితో లగ్నమాసన్నమాయెను - సమయ
మైలగ్నంబు సమకూరెననుచు - విమలాత్ములైన నటివెలదుల
బిలచి - కలకంఠి యిప్పుడు గై సేయుఁడనిన - కలిమిమీరఁగసు
మంగళులు నేతెంచి - మంగళస్నానసంభ్రమము సేయిం
చి - శింగారముగ కురుల్ చిక్కుదీసి - చొక్కమాత్రిలో
కసుందరికపుడు - నెక్కువ సొమ్ములు నింపు వస్త్రములు
పుదుడింపద గురత్నహారముల్ చాల - వరుసతో ధరియింప
వనజాయతాక్షి - కన్నులపండువయి కడు జూడనొప్పె - క
న్నెకస్వహస్తాపికముగ తెచ్చి - తేన సాలు దమ్ముల పా
నుబొన్నెసను - ఘనమయిన బంధువుల్ కమనీయ మగుచు

బహురీతి కుంకుమా భరణమాల్యములు - విహితశృంగా
రంబు వేడ్కతో జేసి - తగురీతి బ్రాహ్మణోత్తముల దీవెన
లు - మగువల పాటలు మంగళారతులు - తరుచుగా భేరిమృ
దంగముల్ చెలఁగ - దొరగొని మంత్రి నిదోడి తెప్పించి - పరమ
సమ్మతముగా బంధువులెదట - తరమిడి కత్తికి తలబ్రాలు వే
గ - పోయించి రప్పుడు బుధులు బ్రాహ్మణులు - గాయకుల్
మాగధుల్ కవులనుతింప - చెలియ కప్పుడు పెండ్లి జేసి రావే
ళ - వలనొప్ప మరి నాగవల్లియు దీర్చి - యరయగా నా
మంత్రి నపుడు బూజించి - వరవస్త్రభూషణావళులిచ్చి పి
దప - పదివేల చక్కని పాడియావులను - పదపడి యొక
వేయాభద్రగజములను - దాసీజనంబులు తగనొక్క నూ
రు - వాసిగా తురగముల్ వస్త్రసంఘములు - ప్రణుతింపనొ
కలక్ష పసిడిటంకములు - గణుతింపరాని ఘనభూషణ
ములు - పసుపు పత్రికాభరణంబులిచ్చి - వినయంబు మెర
యంగ నిజుడున వ్వేళ - తన పత్ని బిల్చి సంతస మందియని
యె - మన పాపనం పెదముగువగో నీవు - హీనబుద్ధులే మైన
నిప్పుడే చెప్పి - యతి వేగమున బంపు మతివ నచ్చటికి - నని చెప్పి

నంతలోనబ్జాయతాక్షి. వినిసంతసంబునవేగంబెపోయి-
యతివకు వడిబియ్యముహురంగగట్టి - యతిభక్తితోడనిట్లని
బుద్ధిచెప్పె - మాతల్లివినవమ్మమమ్ములదలచి - జాతిగా
మరిచింత బడబోకువమ్మ - పడుచులతోనాట పాటలు ద
లచి - యడరనిక్కడివతెనాడబోగదు - అలసిసొలసి
నైనయత్తగారికిని-నలివేణికోయడ్డమాడంగరాదు - పలు
విచ్చినగరాదు పరులయిండ్లకును - పలుమారుబోరాదు
పనులుచెప్పినను - గ్రక్కునవినవలె గాకతిట్టినను - ము
క్కలంబుగ మోము మాడుపంగ రాదు - శాంతరో
మాబుద్ధిగలిగియత్తింట - శాంతంబుతోడుతను సమరసం
బునను - నడుచుకోవమ్మ తిన్నగనేర్పుమిర - వృషమిలో
పలుగల పౌలతులుమెచ్చ - ననిచెప్పిపుత్రికననిపెనావెళ్ళ-
వినయంబుతో రాజువిడువనిమమత - పుత్రికౌగిటజేర్చిపు
త్తెంచెనపుడు- చిత్రవేగంబునచెలియదోట్కొనుచు-నతి
వేట్కతోడుతనామంత్రివరుడు-యతులితుడైనధర్మాంగ
దుపురికి - చేరియాశుభవార్తచెప్పిపంపినను- ఆరాజశే
ఖరుడానందమొంది-భూరివాద్యంబులుభోరునమ్రోయ-

వారికినెదురుగావచ్చిదోడ్కొనుచు- తెచ్చితాగృహము
నతెరగొప్పవిడువ- హెచ్చువేడుకతోడనిందీవరాక్షి-అ
త్తగారినిజేరియతివకేల్మోడ్చుగువ- సత్తకౌగిటజేర్చియానం
దమునను-ముత్తైదువైనీవుపుత్రులగనుము- హత్తినవేడ్క-
తోసమరివర్ధిల్లుమనుచుదీవించినసత్తవారింట- పనులుచే
యుచునుండెపద్మాయతాక్షి-వనితకంతకును యౌవనము
నిండినను- ఘనమైనబంగారుకాంతిచెన్నొందె- మొదలక
చన్నులుతెండుమొనచూపవచ్చె- పలుకులుచిలుకలపరిపా
టిమించె- చిన్నారికురులెల్లచేతదేసమ్యె, కన్నులునిరసిం
చెకలువరేకులను - పిరుదులుఘనమయ్యెపిడికెడునడుము
గరిగట్టిచెలికినూగారుగన్పించె - పురుషునిపైనాంభబుట్టె
నావేళ- వెరువకమగనితావేడుకంగజొచ్చె- నంతఃపురం
బుడానంతయుజొచ్చి- చింతనొందుచుజూచె చిగురాకు
బోడి- మేడలుమిద్దెలుమించువాకిళ్లు- మాడువుల్తోట్టముల్
మరిధనుశ్శాల- లన్నియువీక్షించియతడులేకున్న- చిన్న
బోవుచుమేనచెమ్మటలూర - మగువయిట్లనుకొనె మనసు
లోనప్పు- డగణితంబునపెండ్లియైనదిమొదలు - నెన్నడువ
రునినేక్షించలేదు - అన్నావతోడుతనామామగారు- ప

మ్మగానె చటికిబంపెనో యనుచు - కన్నుల జలములు గ్ర
మ్మనా వేళ- దనలోనవగచుచుతలపోయదొణగె-నెనయ
గసొమ్ములు నెన్నిగల్గినను - పురుషుడు లేనట్టిభోగంబు లేల-
పురుషుని బొందని పుట్టుకయేల- పురుషుతో బొనగని పోడిమి
యేల- పురుషుడే దైవంబు పురుషుడే గురువు- పురుషునితో
డ నెప్పుడు వియ్యమగుచు - మరుకేళి దేలుచు మగువ లెందైె
న- మొదలు బాయనివార లెంతటిఘనులు- పడుచుదనంబున
పతిమీదిచింత- మెఱుగ లేనయితినేనిన్నాళ్ళ దాక-కరుణా
విహీనుడయి కపటంబుతోను - కత్తికిమంత్రి కంకణమెట్లు
గట్టె- నత్తిల్లుసొచ్చిన యానాటనుండి - నేటి పర్యంతం
బు నేమగనికండ్ల - పాటించిచూచిన పట్టయిన లేదు - అ
ని రేయిబవలును నాత్మలోగుంది - దన చెలికత్తెతో ద
నరసిట్లనియె - వనితనేనిచటికి వచ్చినమొదలు - మనమా
రకన్నుల మగనిజూచినది - లేదమ్మ యెక్కడ లేడు నేజ్లెల్ల-
యే దేశమునకయిన నేగియున్నాడో- సోదరి చెప్పవే చో
ద్యంబు యనిన- నాదరంబున విని సయ్యంతికనియె- పొలతి నీ
పురుషుండు పుట్టుభోగమ్మ- పలుక డెవ్వరితోడ భయపెట్టి
నరుల- తలపడి గెలబోలుతలగలవాడు - నలినాక్షి విను రెం

డునాలుకలమ్మ- నుక్కువనడచిన మలక లే కాని- చక్కగా నడువ
డు సాధ్వి నీమగడు- ప్రజలకు శేషుండు పంటవిషమ్ము- తజ్ఞులౌ
వారి చేతగనెన్నబడును- సంతువన్నియు మనుసరి సేయు మే
ను- కంజాక్షు నీశయ్య బాయకనుండు- ఒప్పుగా వస్త్రము
తో రులుగప్పినను - కప్పక తానుండు కడు మోదమునను- ఘ
నుండు యాహారి పేరు కాంతలకెప్పుడు- విను ముఖజంగుడు
వెసపాలు ద్రాగు- శంకరాభరణమయి వెలగుచు నుండు
బొంకులుగావు నీపురుషుని మహిమ- పుట్టలపుట్టకై పుట్టినా
డమ్మ- పెట్టెలోనట్టింట పెరుగుచునుండు - తగనేగియత్త
కుదయ పుట్టినట్లు - మగని జూపుమటంచు మరియనవమ్మ
అనిబుద్ధి చెప్పిన నబ్జాయతాక్షి - విని గూఢ వాక్యముల్ విచా
రించికొనుచు- మనమున దెలియక మరియునిట్లనియె- వినవ
మ్మ సిగ్గు నేవిడచి మాయత్త -నడుగుదు నే నెటులభిమానము
డిగి- యడిగిన యటమీద నాయత్తనన్ను -చిన్నదానవు నీవు
సిగ్గుమాని - మెన్నడాడని మాటలిదియేమటంచు- తిట్టు
నో కొట్టునో తెగువతో నన్ను - రట్టడియనిదొడ్డరాయడి
చేసి- తప్పని మాతల్లి తండ్రికి వ్రాసి- తెప్పునబంపునో తె
లివి లేదనుచు- కాదనిపించునో కాంతరో వినవె- పేదకుథ

మణంబుపిరికియుద్ధంబు-అత్తకుశాంతంబుఅలవేముతీవ్ర
కత్తికిమెత్తనగలదెయొచ్చటను - మానినినడుగంగ మరినే
నువెఱతు-నానోముఫలమునెన్నగనెట్టులౌనో- అటువలె
నౌచుండునమ్మరోయనిన - కుటిలకుంతలివిసికొమ్మకిట్లని
యె- ఇదియేమివంకయాయిందీవరాక్షి- మదిలోనభయ
మేమిమగడేడియనిన-నీయత్తయేటికినినుకోపగించు-తోయ
కునామాటదొడ్డమేలౌను- యీమాటతప్పకేయిదియేమి
నీవు- మానినిపొమ్మనిమరిభీతిజెలిపి- పడతులందరుగూడి
పదరకుమనుడు - పలికినప్పుడెపోయి పడతియత్తకును-
దండప్రణామంబు తప్పకజేసి - నిండుమనంబున నిలచి
యిట్లనియె - వినవమ్మవోయత్తవిన్నపంబొకటి - కని
కరంబునవిసికావంగవలయు - చెన్నుగానను పెండ్లిచేసి
నమొదలు- ఎన్నడువరునినేనీక్షించలేదు- యత్తరోప్రేము
క్కడయలుగకీవేళ - మత్తిల్లగానీవుమగనినాకండ్ల - జూ
పగవలెనింకచూపకకాని - నీపాదమాననేనీరునన్నంబు-
పుచ్చుకోనికప్రాణముల్వల్లననిన - అచ్చెరువందితాయ్యా
లిబుద్ధిచూచి - చెప్పకయున్ననీచెలియయేమగునో- చె
ప్పినయింకనేమి సేయంగగలదో - యెన్నాళ్లుదాచిననిది

దాచబడదు - పన్నగజెప్పెదభామయామీద - పామర
మ్మనదూరిపలుకనిమ్మనుచు - ఆముద్గరాలితోన త్తయిట్ల
నియె - ఏమనిచెప్పుదునిందీవరాక్షి-భామనేమిక్కిలిపా
పాత్ముంరాల-నానోముఫలమునలినగర్భుండు-పురానినా
కడుపునభోగివుట్టించె - పోసగంగయామంత్రి బూమెలు
జేసి - యొసగపుత్రుండనియీభూమిలోన - ముసరిమో
సముజేసెముదితరోనిన్ను- పసిబిడ్డదెచ్చిపాపముగట్టుకొ
నియె- నేమిసేతునెతల్లియిదెచూడుమనుచు-పాముజూపి
సజూచిపడతిమూర్ఛిల్లి యొకఝామునకులేచియొగినోరు
నురమువకవకలై పోవవాపోయిమరల - తక్కకవే వేగతగ
మోదుకొనుచు- అక్కటాదైవంబుఆరడిబుచ్చె- వెక్క
సంబునచాలవిలపింపదొణగె-యొక్కడజొత్తునుయేమం
దువిధిని - హాజగదీశ్వరా హారామరామ-హాజలజేక్షణఆ
సదీసితివి - జగతిలోయీయాడుజన్మఫలంబు- పగనిటుపు
ట్టించెపాపబ్రహ్మ- పుట్టించెనేనాకువురుషహీనంబు-
ఎట్లుగాజేసెనయెనేమితనకు-పాపంబుజేసితిబాపురేతం
డ్రి- యీపనిచూడకయెటులతప్పితివి - నేనింతపనియాట

మెరుగనేతల్లి- వ్రాసినమ్మితి నేను పురుషుడేయనుచు-యి
లలోన నెందైనయింతపాపంబు-కలదని విందురే కాలాహి
కిపుడు- ఒరులబిడ్డల దెచ్చియుచితంబుదప్పి- మఱిపెండ్లిజే
సినమానవుల్ గలరె - నేనెటుబ్రతుకుదు నిజముగానిపు
డు- వ్రాసి నాకెవ్వరుపుడమిలోదిక్కు-వసుధలోనాయీ
డువనజాక్షు లెల్ల- పోసగంగతమతమపురుషులగూడి -ము
దముతోడుతను కాపురము సేయంగ-అదనుగా నేనోచనై
తినిగదరె- మునుపు నేనెవ్వరి మొగులబాపితినో-పనుపడన
దినాకుప్రాప్తించెనమ్మ -లోకంబులోపలలోలాక్షులార-
యీకోలదీరునా మెన్నంగమీరు-ఓయమ్మలార నాయీసు
ఖందరికిని- యీ యెడదాకకనిక నెట్లుమాను- నావంటిబిడ్డ
లునళినాక్షు లార- వావిరిలేనట్టివారలుగాన-యీపనిజే
సితిరిందరుగూడి - ఓపాపమతులార వోయింతులార
యీగుట్టు దాచితిరి న్నాళ్లబట్టి- బాగుగా జగతిలోప
లగని పెంచి - నట్టివారలుమీర లకటపాపంబు - గట్టు
కొంటిరి యెంత కతినాత్ములమ్మ- ఆదోషిమంత్రి తానది
పాపమనక - యీదోషమునకుదా నెట్లులోనయ్యె-ని

నిర్మలగుణశాలినీతిమంతుండు- ధర్మాంగదుండైనద
య లేక నిపుడు-ధర్మంబుదప్పియి త్తరినన్ను దెచ్చి-కర్మంబు
దానిట్లుకట్టుకోదగునె- యిప్పుడునాదుఃఖమింత నెవ్వరికి
చెప్పుకుందును యింత జేసితిరనుచు- మేలుగానధిపుతోషిం
చినవేడ్క- వాలాయముగ నేనువసియింతుననుచు- చాల
యాసించితిసంభ్రమంబునను - నీలాగుపామాట మెరుగ
నేతల్లి - యీలోకమందునన్నిట్టిబామలకు - యేలపుట్టిం
చెనో యీవిధినన్ను - పూర్విజన్మమునజాల దోషంబు నే
ను- అలరంగజేసియీయువనిబుట్టితిని- జేసినకర్మంబుచే
జేతగూడె- ఆసలన్నియును నిరాసలైపోయె- వారకరక్షిం
చువాడికనేరి- యేరీతిబ్రదుకుదు నేమిసేయుదును - పను
నితలపోతునేదారినోము- నోచినఫలమిట్లునుదుటనుండం
గ- నుండంగవచ్చునే నాగివీరిదండ- దండాయమానమైత
నకర్మమునకు - నన్నుదెచ్చిమాతండ్రినయమింత లేక- ఘ
నమయిన పాపంబుగట్టుకొన్నాడు- పాముకిచ్చెనుపదప
డివరుని-యేమాత్రమైనతా నీక్షించకపుడు - అసియనిదుః
ఖించి అక్కయతాక్రీ-ఘనకోపదృష్టిచే కాంతలకసియె- ఈ
మందిరమ్మబేలయీసొమ్ములేల- యీమామనాకేలయీయ

త్తయేల - నాతల్లితండ్రులునాబంధులేల - భూతలంబునగ
లపుణ్యభూములవు - దిరుగంగనాపాలిదేవుడేగలడు - తి
రుపతులెల్లనుదిరముగానేను - పోయిసేవించెదభోగితో
గూడి - యీయింటనుండంగనేమికారణము - పతిబాసిచరి
యింపబాపంబుమొదలు - పతిముందుగుడువకపణతియే
ముందు - ఆరగించినపందియైపుట్టుభువిని - ఈరసంబునపతి
కెదురాడదోషి - మూగజీవైపుట్టుముందరనదియు - నాగడం
బునబతిసటమటించినను - పరపురుషులగూడుపాపాత్మ
రాలు - కరమధిర్యదిమాలకాకియైపుట్టు - పురుషుడొల్ల
నియట్టిభుక్తశేషంబు - మరియారగించకమదిరోసుకొనుచు -
బారవేసినగార్ధభంబుగాబుట్టు - వారకపతిరూపువం
కరల్చెప్ప - ధరలోనకుబ్జయైతాజనియించు - వరుడూర
లేకున్నవన్నెబెట్టినను - పసుపడనదిపుట్టుగుడ్డియైపుట్టు
గానకొనిధృతరాష్ట్రగుడ్డివాడయిన - గాంధారిదైవంబు
గానుభావించి - బంధురంబుగకండ్లపటముపైగట్టి - కాపురం
బాపదగాంధారిజేసె - ద్రౌపదియాహల్య తారభూపు
త్రి - మెంచమండోదరియిమ్మగాజగతి - పంచకన్యలు
ఖ్యంచబడరెదిక్కులను - కుంటైనమొండైనగుడ్డివాడయిన

మెట్టిమట్టయినను యేమనరాదు - అటుగానమగడు పా
మయినగానిమ్ము - పతిభక్తితోడుత పాలుబోయుచును
పోషించుకొనుచు భూములజూచెదనుచు - శేషునిమ్మని
లేచి చెయ్యెత్తి మ్రొక్క - ఆమాటకును నవ్వి అమిర్తాలి
మొదలు - భామలందరుగూడి పరగనిట్లనిరి - కోమలివిన
వమ్మ కోపగించకుము - పామునెత్తుకపోయి పణతిరోనీ
వు - ఇదిసందుచేసుకయీయిల్లువెడలి - పదపడిపుట్టలో
పామునువిడిచి - దిమ్మరివయినీవు తిరుగంగ దలచి - మ
మ్ముసమ్మతిబెట్టుమాటలేగాక - నీవేడనదులేడనీమాటలే
డ - త్రోవెరుంగవుపోని త్రోవలుగాని - బలువయినయడ
వులుపర్వతంబులును - పులులుదుప్పులుతేళ్లుభూరిసింహ
ములు - గలభూములీరీతి గడువంగగలవు - తలపకకార్యము
గాదుతరుణిరోనీవు - బాలవుగోలవుపాపంబుగాక - యే
లయీపలుకులు యిటుమానుమనిన - చూచియాచైత్రలో
క్యసుందరియనియె - యీచిన్నమాటలు యిట్లాడదగు
నె - యమ్మలారానాదుఅభిమానమునకు - ఇమ్మగాక
తర్లుయెవ్వరున్నారు - నాధర్మమేసుమ్మినాకునుసా
క్షి - ఆధర్మదేవతఆత్మన్నెసరుగు - నామనసెరుగక

నలినాక్షులార - యీమాటలాడెదరిందరుగూడి - మీ
రేమియాడినమిమ్మేమనము - నారాయణుండుండ నాకే
మిభయము - అని వెచ్చనూర్చుచునహోరాజుపెట్టె - అను
వొందదనయుత్తనడిగి వేగంబె - తనవడిగట్టుకతలెఱనాత్మ
ణామె - వినిపురజనులెల్లవిస్మయంబంద - నీరజదళనేత్రిని
లయంబువెడల - నరసియావృత్తాంతమంతయు వేగ - చా
రులవలన తానన్నియుదెలసి - ధర్మాంగదుడువచ్చి తా
నడ్డగించి - చుమడించిపోవుటమర్యాదగాదు - క్షమియిం
చుమిప్పుడు సైరింపుమనిన - యింతైనలోంగక యిదియు
పామనక - యెంత జేసితివయ్యయేమనుదాన - ఈలోక
మందున యీయపకీర్తి - యేల దప్పునునీకు యెవ్వరుని
న్ను - అవుసందురయ్యో యీయుపకారమునకు - భవమున
కొడిగట్టిపసిబిడ్డదెచ్చి - తల్లితండ్రిని బాపి పెటవట జేసి -
చెల్లబోనన్నిట్లుజేసితివకట - అనియిట్లుదూరిన నారా
జవరుడు - తనతలవంచుక తరుణికిట్లనియె - వోయమ్మ
యీపనియుచితంబుదప్పి - సేయుచెల్లనిపనుల్ సేతునే
నేను - ఆపాపకర్ముండు అమంత్రివరుడు - ఈపని జేసె
నుయేమినీవనిన - యేమనగలవాడయిదియేమినాకు - నా

మనవిప్పుడు నలినాక్షివినుము - పోదగదమ్మ యీ బుద్ధి
లునీవు - ఆదరంబున మానుమని యిట్లులనియె - నాకు
కోడలుగావు నాకుపుత్రుడవు - నాకుదిక్కెవ్వరు నళినా
యతాక్షి - యీసంపదలుభూములిన్నియునీది - యీ
సాహసంబేల యిటుమళ్లుమనిన - మామరో వినవయ్య
మమతనీకేల - నీమాటలేల నాకీసంపదేల - భూమిపై
యపకీర్తిబుట్టదే నాకు - పాముకయి నన్నిట్లుపడుబాటు
బడుచు - నుండమంచునుబల్కుటుచితంబుగాదు - తిండి
చేకండలు దేహంబుపెంచి - యెవ్వరికిత్తునో యీ దేహసు
ఖము - నవ్వరా జనులెల్ల నామోముజూచి - భూమేలధన
మేలభోగంబులేల - భూమిశనన్నింతబోధించనేల - పు
రుషులులేనట్టిపొలతులబ్రతుకు - అరయసూర్యునులేని అ
హములరీతి - ఆరీతిచంద్రుండులేనియారాత్రి - రాత్రిదీపం
బురంజిల్లనట్లు - యిల్లాలుపలుచు తన్నెరుగనితల్లి - తల్లి
తండ్రులకునుతాగానిసుతుడు - సుతుడులేనట్టియాసుంద
రిబ్రతుకు - బ్రతుకుపర్యంతంబుపరులప్రేష్యంబు - లేశ
మయినను రాజులేనియారాజ్య - మాశివుజూడనియట్టినేత్ర
ములు - నస్నంబులేనట్టినరునిదేహంబు - సున్నమెల్లని

వానిసొగసుపీడెంబు - శ్రుతిలేనిపాటకాసులులేనిపూట.
మతిలేనిమంత్రిసన్మతిలేని గురుడు - తావిమాలిన పుష్ప
దామంబుభంగి - శ్రీవిభునుతిలేనిచిత్తంబదేల-సుమ్మయ్యా
నీకునుసుతుడును లేడు- నెమ్మదినుండుడీనే నేలమీకు- మి
మ్ముదూరినవారమేలేమిలేదు- ఇమ్ముగామంత్రిని యేమన
రాదు- నాకర్మవశమున నాకిట్టులయ్యె - మీకేమిపోర
య్యా మీకుమ్రొక్కెదను- పోయెద నే పుణ్యభూములుజూడ-
యీ యెడ మాన్పుట లిదిపాపమయ్యా - పదివేల కయిన
నీపట్టుననుండ - నిదియేమిమాటలుయిప్పుడు నన్ను - పో
వనిమ్మనుచుగొబ్బున మ్రొక్కితొలగి- తీవరంబున దల్లె తె
గువనాకాంత - ఆరాజు దుఃఖించెనతివబోవంగ- వారక
నాయింటివారెల్లగూడి - పాపంబుయిదియని పరితాపప
డిరి- ఆపన్నగమతల్లి అతిదుఃఖమునను - యేపున నిట్లని
యేడ్వంగదొణగె - హాపద్మసంభవ హాజగదీశ - యీ
పాపమేలనాకిట్లుసిద్ధించె - ఈలాగు శేషునకీయింతి నేల
వ్రాసితిరీలాగు వసుధపయిదిరుగ - చేసితిరయ్యా ఈచిగు
రాకుబోణి - యెంతగుణాఢ్యురాలెంతవివేకి - యెంత
సుందరమణియేమనియెంతు- నే నెన్నిపనులయిన యెవుడు

వేసరదు-నన్నుమన్నించునునామీదభక్తి- యెన్నడుమ
రువదు యెడబాసియిపుడు - పన్నగానడవుల పాలయ్యె
గదవె- యెటులనే మరతును యిప్పుడింతయును - కట
కటాయీదోషకారిదయివంబు - యిన్నిమాయలుజేసు
టెరుగనేతల్లి - నిన్నుబాపితిగదె నీవారిలోన - తలితండ్రు
లీమాటతప్పకవినిన- తలపోసివారేమితల్లడిల్లుదురో - నా
యిల్లుమేలనినమ్మి పుత్రికను-నోయమ్మయిచ్చిరేయొగిపా
పమనక - వారలేమందురో వనితయెమ్మనుచు - మారాజు
మామంత్రిమాటలకప్పు - డిదిదోషమనక తానెట్టులోన
య్యె- పదపడిగడచినపని కేలచింత- యనుచునాయమ్మిణాలి
యతిదుఃఖమునను- తనయబాయుటకునుదపియించుచుం
డె- నటరాజకన్యకయతిఖిన్నయగుచు- పుటభేదమున వెళ్లి
పోవుచుండగను- పురజనులెల్లనప్పుడుజూచియలరి- ధరనె
న్నదగినట్టిధర్మాంగదుండు - తనయుడులెని వర్ణనమే
లజేసె- ననువారుకొందరునతడేమిచేయు- పనివడితానె
గిపంతినిదెచ్చి- ఘనదోషమొదిగట్టెగాయనువారు - నా
మంత్రిననేలనబ్జగర్భుండు- వామాక్షినిటువలె వసుధపై
దిరుగ-ననువొందవ్రాసినాడని యెదువారు- వనజాపనుని

దూరవలువదాతండ్రి - వరునిజూడక పెరవారిమాటలకు-
హర్షించిగొబ్బునసందిచ్చెసుతను- వరుసనీపాపంబు వానికి
దగులు- నరయంగదప్పిపోదనియెదువారు- ఆనాతియొంటి
గానరుగంగజూచి - భూనాయకుండునిప్పుడునూరకుండె
పొసగనొక్కరినైనబొమ్మనడాయె- కసిగందుననడెంత
కఠినచిత్తుండో - అనిపురజనులిటులనగనావేళ - తనమది
మోహామంతయుగోసివేసి- శేషుడే దైవంబు శేషుడే గురు
డు- శేషుభజింపనిశ్శేషమౌనఘము - ఈభూషణంబులు
యిదియేలయనుచు - ఆభరణంబులు అన్నియుదీసి-వీభూ
తిపైబూసివేగంబెతలను - ప్రాభవంబుగజటా భారంబు
దాల్చి-పురుష వేషము వేసెపూబోణియపుడు-విరవిగాచ
క్కాసి వెలచంద్రకావి - వలువతాగట్టియావన్నెలుమాసి-
వెలయంగరుద్రాక్షపేరులు వేసి - ముని వేషధారియైనసుగ
ని నేమరక- అనయంబుపాలు నెయ్యర్పించుకొనుచు - వన
ములుగిరులు కేవలముయునదులు-ఘనముగానన్నియుగను
గొందుననుచు-ఘనపర్వతంబులుగనుగొను వేడ్క- దనరన
భక్తితోతరలాయతాక్షి- వేత్రవతీకృష్ణవేణికావేరిపాత్ర
హానమాదభవనాశిసింధు- భాగీరథీతుంగభద్రకాళింద-

వేగవతీజాహ్నవితామ్రపర్ణి- భీమరథీమరియుపెన్నబా
హుదయు- తామసహారిణిమందాకినీసరయు- సారస్వతీన
దిచంద్రపుష్కరిణి - సారమౌనదులెల్లసరవితోగ్రుంకి-
హిమవంతనిషధయాయింద్రకీలాద్రి - అమలనీలాద్రినీ
లాంజనగిరియు - మలయాద్రిసిహ్యాద్రిమందరాచలము-
యిలమించుహస్త్రాద్రిహేమకూటాద్రి - గంధమాదనము
ఖ్యఘనపర్వతములు - బంధురంబుగజూచిభామభీతిలక- ధ
రమిదదిరిగెనుదండకారణ్య- మరుదైనయాచంపకాటవి
గడను-అంగుగానపుడుపుణ్యారణ్యభూమి - రంగయిననై
మిశారణ్యంబుజేరి-కౌండిన్యశౌనకగార్గేయజన్హు - మాం
డవ్యవాల్మీకమౌద్గల్యకపిల- కౌశికాంగీరసకణ్వదుర్వాస
వాసిష్ఠజమదగ్నివత్సమాతంగ - శాండిల్యనారదశరభం
గవ్యాస- పుండరీకాగస్త్యపులహాదిమునుల- ఘనులగనెని
మ్రొక్కగుభక్తిబలికె- వినరయ్యమునులారవిన్నపంబొ
కటి- నాకర్మవశముననళినజుడిపుడు-యీకాలసర్పంబుని
టునాతుప్రాసి-పురుషునిజేసెనీఘువిగలనదులు - తిరిగితిన
య్యాయంచేమిలేదాయె- ఘనులారయింకనాగతియెట్లుల
నినవనజాక్షిగనుగొనివారలిట్లనిరి - వినవమ్మతరలాక్షి.వి

నుపుణ్యసాధ్వి - వినుకోమలాంగినీవిభుఁడుపూర్వంబు
భూసురక్షేత్రముల్ పుణ్యభూములును - భాసురంబయిన
ట్టిబ్రాహ్మలకెల్ల| దుర్మదాంధంబునదుష్టాత్ముఁడగుచు-ధ
ర్మంబుదప్పియధర్మమ్ముఁజేయ.అతిపాపకర్ముఁడైయపా
రూపియయ్యె - సతినీవుజేసినసద్ధర్మమునఁదుగతమయ్యెపా
పంబుగతమునియందు - వ్రతములు ఫలియించెనైకంతు
కృపను-నాగేంద్రుఁడల్లననరరూపమగును - శ్రీగల్గివర్ధిల్లుశ్రీ
ఘ్రంబుగాను - మగువనోషామ్మనిమరిమునులనిరి - చిగు
రాకుబోణివాసిగమోదమంది. తెగువతోనాకకొన్నిదే
శంబులెల్ల-తగవుమీరగజూడదరలెనాక్షణమె - కాళింగ
నేపాళకర్ణాటగౌళ - చోళలాటమరాటశూరసేనాం
ధ్ర- కరహాటకేరళకాశ్మీరబోటకురుమత్స్యపాంచాలకు
రువిదర్భ-బంగాళసైంధవపారసీమగధ- వంగాంధ్ర
కొంకణపాండ్యపుళింద - ముఖ్యదేశంబులిమ్ముగసంచరిం
చి-సౌఖ్యంబుగోరకసాధ్వీలలామ - కందరాళపలాశకద
ళినిరుండి - తిందుకకర్పూరతింత్రిణీవకుళ-పనసపిప్పలనిం
బపారిభద్రాది-ఘనవృక్షయుతమైనకానలజూచి - ఘూ
కభరద్వాజకోయష్టిచటక - కాకోలటిట్టిభ కలకంఠము

లను -గరుడశకుంతలకంకకపోత- స్వరములువినుచునప్ప
టివేళనుండి - భల్లూకసూకరబలిముఖశరభ-భిల్లులలా
యకభీకరఖడ్గ-హరిణగోకర్ణక వ్యాఘ్రజంబూక - కరి
శశసారంగగవయమార్జాలములుమొదలైనట్టిమృగ కోటు
లెల్ల - తలగకజూచుచుతరలాయతాక్షి - ఆకాశిపురిచేరి
అంజలిచేసి-అభవుసన్నిధిజేరిఅతిభక్తితోను- భవపాశ
ములుగోసిపరచింతదీసి - శివభక్తిగురిజేసిసిరులెల్లగోసి
వరగుణశాలివల్లభునితాగోరి - వరప్రసాదులకుశంభువు
డంచుడాసి-మునిపక్షఘనదీక్షపూర్ణకటాక్షు-యనివిశ్వ
నాథునికతిభక్తితోనుసావధానంబుగాసాగిలిమ్రొక్కి-భా
వంబులోనతిభక్తితోడుతనుకరములుముకుళించి కాంత
యిట్లనియె- శరణుగిరిజాధీశశరణుపరమేశ-శరణుపాప
వినాశశరణుభూతేశ-శరణుసర్వగణేశశరణుసర్వేశ- శ
రణుశాశ్వతరూపశశిజటాజూటశరణు నాగవిభూషశర
ణార్థిదేవ - శరణులోకత్రితశరణుసద్వినుత - శరణు
పూర్ణకటాక్షశరణుఫాలాక్ష-అనియిట్లు నుతియించి
యజ్జాయతాక్షి-పనివడియాకాలభైరవుజూచి - దండప్ర
ణామంబుదప్పకజేసిఖండేందుమౌళికిఘనమైనభార్య-సక

లక్ష్మాపూర్ణ సాధుసంపూర్ణా - అకలంకమణికర్ణికా
యన్నపూర్ణా - కనిమ్రొక్కి విఘ్నేశునకుపూజచేసి - పనిప
టిపురిలోసబసాళ్లైయున్నసకలదేవతలకు సాష్టాంగ
మెరగి - శుకవాణివేగమచ్చోటనుతలి - వెక్కసంబునమ
రివిలపించుకొంచు - మక్కువగంగనుమరిచూడదలచి - అర
యపాపవిభంగ అతిశోకభంగ - కరకంతజటసంగకరు
ణాంతరంగ - మునిమనస్సుభృంగభువిమహోత్తుంగ - ఘ
నగభీరతరంగకదునుత్తమాంగ - వైరిసంతతిభంగవరసుధా
గంగ - ధారుణినెన్నంగదగుదువీవనుచు - సకలపాపంబు
లుసమయును యిపుడు - ప్రకటితంబుగబాయుబహుదో
షమను చుసరసిజలోచనసంభ్రమింపుచును - సరవిస్నాన
ముచేసిసరసతమీరి - నళినాభునిజగన్నాథునిజూడ - ఆ
నీలకుంతలిఅతిభక్తితోను - శ్రీపురుషోత్తముజేరివేగంబె. ఆప
న్నగముతోడనబ్ధిలోగ్రుంకిఆపన్నులైనయలినీలవేణి - ఆ
పన్నివారణమటుసేయుమనుచు - వలగొనియాబల భ
ద్రుబూజించి - వరుదానమింమనివర్ణింపదొణగె - శ్రీజ
గదాధారజగన్నాథ - శ్రీవత్సకౌస్తుభశ్రితజనాధార
మానితస్ఫుటభాషమహనీయ్యవేష - దానవమదశిక్షతా

పసరక్షత్రయరూపకులదీపదారుణాటోప - వరచాపగ
తరూపవైరిప్రతాప - సారసదళనేత్రసన్నుతగాత్ర - చారు
సంగరధీరజగదేకవీర - సారసద్గుణపూర్ణ సంచితోదీర్ణ
కారణజన్మ పంకజబంధువంశ - వంశనాళవినోదవైకుంఠ
వాస - నాసవవంద్యకేవలసుకుమార - మారుతాత్మజవా
హమందరోద్ధార - ధారుణినీవంటిదైవంబుగలదె - అప
రాధినను గావుమా ర్తశరణ్య - కృపమాలియామంత్రిదూ
హకంబునను - తావచ్చిపాముకుతగపెండ్లిజేసెకావవే
కృపనన్నుకరుణాసముద్ర - యికనీవుదప్పసాకెవ్వరున్నా
రు సకలేశయనిచాలసన్నుతిజేసి - వికచాబ్జలోచనవేగం
బెమరియు - నకలంకచిత్తయై యాస్వేతగంగలావుకేశ్వర
మనులలితపుష్కరిణి - శ్రీవిష్ణుపాదంబుశివపత్నిగుళ్లఘన
మైనయట్టిమార్కండేశ్వరంబు - విసయంబుతోవటవృక్షం
బుజూచి - నిమ్నంబుగలమహనీయమౌనీంద్రు - ద్యుమ్నం
బులోగ్రుంకితోయజనేత్రి అరయంగగుళ్లనుఅన్నియుజూ
చి - పరిపూర్ణభక్తులొప్పంగాలగనుచు - భోగమంట
మునుభక్తిమంటపము - జేగీయమగునభిషేకమంటపము
లాలితంబుగనాశిలామంటపంబు - పోలించిగనుగొనపూ

తాత్మయగుచు - యిలరోహిణీకుండమీక్షించిభక్తి - వ
లగొనిమ్రొక్కుచువచ్చివేగంబె - రజతశృంగంబునరఘు
రాముజేరి- రాజీవలోచనరాజాన్నములను - అరిసెమం
డెంగలునమృతాన్నములను- అరుదైనగారెలుహండిపొం
గళ్లు - గారెలుబూరెలుఖండచక్కెరలు - సారతరంబౌ
ప్రసాదంబుతెలమి-స్వామికర్పించియేజాతిపెట్టినను- ప్రే
మతోభుజియించిబీరంబుతోను - రమణీయముగ గొన్ని
రాత్రులుగడిపి - అమితపతివ్రతఅటుబోవదలచి - అచ్చో
టుబాసితానానందమునను, వచ్చిశ్రీకాకుళవాసునిజేరిఅ
తనిపాదములకునర్థితోమ్రొక్కి-అతిర యంబునదర్శియా
చంద్రవదన-శ్రీకూర్మమునయోధ్యశ్రీనగరంబు - శ్రీకరం
బైనట్టిసింహాచలంబు- సంజీవశైలంబుసర్వధరంబు-అంజ
నాసుతుజేరిఅంజలిజేసి - అతిమోదమునమ్రొక్కి-అచ్చో
టుగదలి-అతివమోదించిశేషాద్రికేతెంచి- గోవిందరాజు
నుగొబ్బునజేరి- భావించిచూచుచుపణతియిట్లనియె-ఆనం
దగోవిందఅతిదయాసాంద్రయోనందనందనయోకుందరద
న - యోసుందరాననయోయిందిరేశ- యోసింధుగంభీర
యోకంధరాభనేనిందువచ్చితినిఖిలేశనన్ను-పూనిరక్షిం

చుమిప్పుడునమ్మినాను - అనిమ్రొక్కికొండతానప్పుడె
యెక్కిఘనమైనగుళ్లనుఘనమంటపములు-కనుగొనినేతెం
చెకమలాయతాక్షి - కనకంబుచేమించిగాంతిచెన్నొం
దుదేవాలయములోనదివ్యమైనట్టిశ్రీవేంకటేశునిసేవించు
కొనుచు- ముమ్మారువలగొనిమ్రొక్కియిట్లనియె-యిమ్మ
హియెల్లనుయిప్పుడేతిరిగి - వచ్చితినన్నునెవ్వరుబ్రోవ
రైరి-హెచ్చుగాశ్రీవేంకటేశనీవైన-చేపట్టిరక్షించుశ్రీవర
నాథ-దాపుదండయునరిదరినీవెనాథ-పరమాత్మసర్వేశ
భగవంతకృష్ణ-సరవరలక్ష్మీశనరహరియనుచు - నుతిజేసి
యచ్చోటజనుండియుతర్లి - యతివేషధారిణియైయతిరయం
బునను-శ్రీశైలవిభుగనిచెయ్యెత్తిమ్రొక్కి - వాసిగానిట్లని
వర్ణింపదొణగెవీరచండీశ్వరవిశ్వసంభరణ - భూరిగు
ణాలోలబుధజనపాల- శివశివశంకరశివభక్తిసుకర-భవ
హరకమలసంభవముఖవినుత - మునిపశుపరమేశముఖ్య
ప్రకాశ-జననాదిమాలదుర్జనకులహరణ- కారణజన్మ
సంగరభీమధీర-ఆరూఢకీర్తివిశ్వంభరమూర్తి-ననుగావు
మనుచునెమ్మదినుతియించె - ఘనవేగమునదుర్గగహన
ముల్గడచి అపవర్గకాంక్షచేనతిమోదమంది - తప

మొనరించెటిధన్యాత్ములకును - మన్ననతో మ్రొక్కి మరిమ
రిచెలగి - చిన్నరంగడజున్న శ్రీరంగశాయి - గురుతుగా
కోరినకోర్కులీడేర్ప - మరికామధేనువుమా రంగశాయి.
అహిరాజశయనుడు ఆశ్రితావనుడు - మహనీయచరితుం
